అభిషేకం

కొడవంటి కాశీపతిరావు

గుండెలోంచి ఆయాసం తన్నుకొచ్చేస్తున్నా పరుగాపలేదు, వేగం తగ్గించలేదు. ఎదురుగా ఓ పెద్ద మనిషి రావడం గమనించింది మంగి. అవును, అతని చేతికి వాచీకూడా వుంది. దగ్గిరసా వచ్చేసేడు.

"ఏండీ..... టైమెంతయ్యిందండీ" ఆగి అడిగింది.

"పది."

తృప్తిపడలేదు. అందుకని అతని వెనకపడి పరిగెత్తి... "సరింగా ఎంతయ్యిందండీ...." అని మళ్ళీ అడిగింది.

"సరిగ్గా పదీ పది.... సరా" అంటూ అతను నడకవేగం పెంచేసరికి తిరిగి బడివైపు పరుగందు కుంది మంగి.

సాలిపేట నుండి కంటోన్మెంటు మున్సిపల్ హైస్కూలుకు వెళ్ళాలంటే ఎలాలేదన్నా పావుగంటకి తక్కువవ్వదు. మరాలెక్కని పదిన్నరకిగాని చేరుకో లేదు. మంగి గుండె బేజారైపోయింది.

పరిగెడుతూ పరిగెడుతూంటే ఆలోచనలు గొలుసులు గొలుసులుగా మంగిని చుట్టేస్తున్నాయి.

'ఇయాళ నాకుంది పెళ్ళి. పస్టుపిరీడు సోసలు మేస్ట్రు. దుమ్ముదుళ్ళగొట్టేస్తారు. పదిగంటల్కి బడైతే పదిన్నరకంటే రాడం..... తియ్యంటూ గుంజిళ్ళయినా తియ్యించేస్తారు..... పట్మని సెయ్యైనా పట్టమంటారు.....

'నిన్నటికి నిన్నా ఆకరి పిరీడు సెప్పకుండొచ్చేసేను. అదీ' సోసలు పిరీడే. నలుగ్గంటలకి మూడో పిరీడయ్యిందని గంట కొడ్తారు. ఆకరి పిరీ డప్పుడు మొదలు. సరింగప్పుడే సాలిపేటకీ కంట్రమెంటుకీ మజ్జినున్న కొళా యొగ్గుతారు. మంచీళ్ళు పట్టేడూటీ అప్పది. కాని నిన్న మూడో పిరీడప్పుడు క్రాఫ్టు పిరీడు. సత్తెవప్పొచ్చింది.... ఒలి మంగి అమ్మకి బాగో నేదు.... మల్లీ తిరగబెట్టింది..... కనకం పిన్నీ, నానూ అస్పత్రికెల్తన్నం..... ఇగో తాళం. మేష్టారినడి గింటికెల్లే..... నా నట్టించొచ్చే సరికే యేలవుద్దో, ఆ సేత్తో అలాగే నాలుగు బిందిలు మోసీయెతల్తీ్లి అని సెప్పింది. మేష్టారి నడి గెల్లమంది. సోసలు మేస్ట్రు ఒగ్గరు. మరంచేత సెప్పకుండా సెయ్యకుండా పారొచ్చేసింది......

'అవునమ్మో..... ఇప్పుడు గేపకవొచ్చింది. మూడు ప్రెశ్నలప్పజెప్పుకుంటానన్నారు సోసలు మేస్ట్రు.... ప్రెశ్నలంటే ప్రెశ్నలుకావు. ఆటికి జవాబులు. నిన్ననే అప్పజెప్పుకుంటానన్నారు. ఇయేళతప్పదు. నా ఒళ్ళు నాదికాదు.'

గుండెలు భయంతో దడదడమనగానే ఆలోచన గొలుసులు తెగిపోయేయి.

'ఆ అయ్యన్నపేట గుంటనేదా...... లష్మి. దాన్నుండే ఆలీసెం. నా నొచ్చేదాకుండే పేసైన్ను నోట్సు రాస్కోవాల అన్నాదా...... బేగి రావొద్దూ' అని బయటికే గొణుక్కుంది మంగి.

"అమ్మొకర్తె....' పోనీ అదొచ్చేవరకు సోసలు సదువుదారని కూసుంటే, ఒలి నీ సదువు సంతకుదోలా.... సూరంతా పొగ నిండిపోతందే ఎగదొయ్యే..... అంటూ ఖంగు ఖంగుమని మంచంలో నుంచే దగ్గులూ..... కేకలూ..... మరింకేటి సదివేది' పైకే విసుగ్గా అనుకుంది.

"ఒలి మంగీ..." వెనకనుండి కేక.

పరుగాపింది. అందాకా తీసిన పరుగు ముందుకు తోసేస్తున్నాది. గొంతు తడారిపోయింది. ఝూపోస్తూ వెనక్కి చూసింది మంగి.

'అదే. లష్మి. ఉండే అంటూ చెయ్యూపు తున్నాది.... రా.... నీపని చెపుతాను' అనుకుంది.

కుడిచేతిలో దొంతిడు పుస్తకాలు. ఎడంచేతిలో సిల్వరు కేరేజి. దానికితోడు లంగా బొందూడి పోతోంది. మోచేత్తో అదుముకుంటూ పరిగెత్తుకు వచ్చింది. కసిక్కిన నవ్వింది మంగి. ఆయాసం తోనూ, మేస్టారి భయంతోనూ వచ్చిన ఆ నవ్వు నవ్వులా లేదు. గంట కిందటినవమనాన్ని నోట్లో వుంచుకుని వుంచుకుని ఒక్కసారిగా కక్కినట్టుంది.

"ఏంటో లెమంగీ.. అంత గీరవాణం.. ఇంటి కాడుండే ఒచ్చేస్తానంటే ఏంటమ్మా పారొచ్చేస్తు న్నావు... ఆంతా కులికి డ్రం బుద్దేనే.." అంది లక్ష్మి కేరేజీ, పుస్తకాలూ కిందన పెట్టి లంగా బొందు ముడేసుకుంటూ.

"నీకెన్ని సుట్లు సెప్పేను. మంగి అనొద్దని. మంగవేణీ అని పిల్లేవేటి?" అంది కోపంగా మంగి. మెల్లగా నడక మొదలెట్టేరిద్దరూ. అయినాలస్యం ఎలాగూ అయింది.

"నువ్వు మట్టుకు లష్మిఅని పిల్దంనేదా... వొర్లష్మీ అని పిల్లేవా?"

"తొమ్మిది గంటలకొస్తానన్న దానివి పదయినా పత్తాలేక పోతేటి సేసీది.." అంది ఇందాకటి మాటకి జవాబుగా.

మరికిక్కురు మన్నేదు లక్ష్మి. కాసేపుండి మాట మార్చింది.

"అవునొలె.. సోసలు ప్రెశ్నలొచ్చుసునే? మేస్ట్రు తంతారు గావాల"

"నేదు... ముద్దెట్టుగుంటారు. రొండు సుట్లు. అలీసెం అయినందుకూ, అప్పజెప్పనందుకూను... పదపద... బేగినడు." అంది విసుగ్గా మంగి.

ఎదురుగా బడి.

బడి గేటు పులినోరులా ఆవలించుకునుంది.

గ్రౌండంతా నిశ్శబ్దంగా వుంది.

తొమ్మిదో క్లాసు ఏ సెక్షను కంటోన్మెంటు కబేళాలా వుంది. సగం మంది బెంచీల మీద నిలబడి చూరుకు వేళ్ళాడేసిన కోసేసిన గొర్రెల్లా వున్నారు. గోక పేట గొర్రెలోళ్ళ పిల్లైతే గోడ కుర్చీ వేసి కొయ్యడానికి కూర్చోపెట్టిన మేకలా వుంది. మేస్టారి ముఖం రాక్షసుడు నవ్వితే ఎలాగుంటాడో అలా గుంది.

"ఎన్ని గంటలకే బడి.." అని గర్జించేరు సోషలు మేష్టారు.

"అవునే మంగవేణీ... ఇలారా.. నిన్న నాఖరి పిరియడు ఎక్కడికి పోయేవు? పైగా ఇప్పుడాలస్యం. అప్పజెప్పుకుంటా నన్నెప్పి దొంగ వేషాలు వేస్తావూ... నువ్వు వేషాలేస్తే నేనొదిలేస్తానూ..." అంటూ మంగి చెవి దొరక పుచ్చుకున్నారు.

పై ప్రాణాలు పైనే పోయేయి మంగికి.

"చెప్పు...పోనీ ఆలస్యంగా వస్తే వచ్చేవు. నిన్న నెగ్గొడితే ఎగ్గొట్టేవు. జవాబు లొచ్చునా..."

ఒస్తున్న దుఃఖాన్ని కలుగుతున్న భయాన్ని అదుపులో పెట్టుకోబోవడంలో ముఖం వికారంగా తయారైంది ఆ ముఖం చూడగానే బోధ పడింది మేష్టారికి.

"మిమ్మల్నిలా కాదే.." అంటూ చెవి మెలి పెట్టి. " రేపొచ్చేటపుడు మీ అయ్యని తీసుకురా.."

అయ్య మాటిత్తె సరికి మంచంలో జబ్బుతో పడున్న అమ్మ కళ్ళ ముందు కదిలింది

"బెల్లం కొట్టిన రాయిలా నోరు మెదపవేం? చెప్పు మీ అయ్యింట్లో వున్నాడా?" చెవి పట్టుకు ఊపుతూ అడిగేరు మేస్టారు

"నేడండి .. సచ్చిపోయేడు "

గతుక్కుమన్నారు గబుక్కున చెవి వదిలేసేరు వెంటనే సర్దుకుని, గంభీరంగా "అయితే మీ అమ్మని తీసుకురా. " అన్చెప్పి జవాబు కోసం చూడకుండా లక్ష్మి పని పట్టించేరు అదయ్యేక అక్కడ నిలబడి చదమన్నారు

కళ్ళముందు పుస్తకంవున్నా అక్షరాలవెంట పరుగులు తియ్యడంలేదు మంగి కళ్ళు

అల్లక్కడ ఆరో క్లాసులో పొట్టేలు వెనక గొర్రెల మంద కుమ్ముకు వెళుతున్నట్టు, లీడరేదో గట్టిగా అరుస్తూంటే వంతపాడుతున్నారు ఇంకా పదకొండు గంటలయినా కాలేదు గాని పదో క్లాసు కుర్రాళ్ళు పదిమంది గ్రౌండులో చేరిపోయి సాయంకాలం ఆడాల్సిన కబాడీకి రంగం సిద్ధం చేసుకుంటున్నారు పన్లేపని ఒకళ్ళమీ దొకళ్ళు ఇసకని జల్లుకుంటున్నారు తొమ్మిదీ బీ నుండి తుంటరిపిల్ల ఒకర్తె మంగినిచూస్తూ.. "అయిందా పెళ్ళి. అచ్చికచ్చా" అన్నట్టుగా చూపుడువేలు ఝాడిస్తోంది ఏదో క్లాసులోనో మరెక్కడో ఓ పెద్ద కుక్క గయ్యిమంటే, చిన్నకుక్క కుయ్యికుయ్యిమన్నట్టు మేస్టారి కేకా, ఆ వెనక ఓ పిల్ల ఏడుపూ వినిపిస్తున్నాయి

గంట కొట్టేరు

'ఏ రోజు చెప్పిం దారోజే పరగడుపు మిమ్మల్నీ, ఈ స్కూలునీ బాగుచెయ్యడం బ్రహ్మతరంకాదు ఊఁ లోపలికి తగలడండి " అంటూ మరోసారి అక్షింతలువేసి బయటికి నడిచేరు సోషలు మేస్టారు.

స్రరున ఆయన వెనక పరిగెత్తింది లావణ్య

ఎర్రర్రగా, నీలం నీలంగా వున్న అంతంత పువ్వులతో తెల్లటి పట్టుకుచ్చులాంటి లంగాకున్న కుచ్చెళ్ళన్నీ సముద్ర తరంగాల్లా ఉరికురికి పడుతున్నట్టుం దా పిల్ల పరిగెడ్తూంటే ఆ అమ్మాయివంకే సంభ్రమంగా యింతింత కళ్ళు చేసుకు చూస్తూంది మంగి

"మాస్టారూ" అంది స్పష్టంగా, ముద్దుగా లావణ్య.

మేషారూ, మేష్టారూ, మేస్టరుగారండీ, మేస్టి గారూ అన్న రకరకాల పిలుపులకి అలవాటుపడిన అయనకి లావణ్యచేత అలా స్పష్టంగా, చక్కగా పిలిపించుకోవడం ఎంతో ఇష్టం

"ఏమిటమ్మా లావణ్యా" అనడిగే రాగిపోయి

"మాస్టారూ.. . మధ్యాహ్నం రెండో పిరియడు సోషల్‌స్టడీసు వుందికదా. మూడు ప్రశ్నలకి జవాబులూ అప్పుడు అప్పజెప్పకుంటారా రేపు అప్పజెప్పుకుంటారా?"

మంగికీ నచ్చిం దీ ప్రశ్న చెవులు పెద్దవిచేసుకు వింటూంది.

"మధ్యాహ్నం గుర్తు చెయ్యమ్మా .. అన్నట్టు నీకు వచ్చునుకదూ? నీకు రాకపోతే ఎవరికి వస్తాయితే" అంటూ బుగ్గను పుణికి స్టాఫ్ రూమువైపు కదిలేరు మేస్టారు

"ఇంతదాక బతికేసేవనుకున్నానే' అంది లక్ష్మి

"లావణ్య బాగా సదూతాది .. ఒప్పజెప్పుకుంటా నన్చెప్పి, ఒప్పజెప్పుకోపోతే అడగదేటి ఆ పిల్ల నెందుకనుకోవాల" అంది మంగి పెద్దమనసుతో. ఆ పెద్దమనసులో ఆ పిల్ల కట్టుకున్న పెద్ద పువ్వులున్న పట్టు లంగా రెపరెప లాడుతోంది

"ఆ పిల్ల నెవరన్నారే. అయితే నీగ్గానీ ఒచ్చేసునేటి! ఆ పిల్ల నెనకేసుకొస్తున్నావు?"

నాకూ రావు" నెమ్మదిగా అంది మంగి

'మరేఁవీ?

'ఇప్పుడు రొండో పిరీడు డ్రాయింగుందికదా సదివిద్దారోలే అంటూ పుస్తకం తీసింది మంగి

"అంతసులువు గొస్తదీ మనకి అంది మళ్ళీ నిరుత్సాహంగా

'సదివి తెందుకు రాదు? పుస్తకంలో ముఖం దూరుస్తూ అంది లక్ష్మి

"అదెలాగ్గ సదవడం మా యమ్మకి బాగోనేదు నిన్న మజ్జేనం మాయప్ప ఆస్పట్లుకి తీసికెల్లిందా నాబంనేదని డాట్టరు సెప్పేసినాడంట అని కొంతసేపు గొంతుపూడుకుపోయి ఆగింది మళ్ళీ కళ్ళలో రెపరెపలు శబ్దం చేసేయి

'కిందటి పండక్కి మాయమ్మ పన్జేస్తున్న ఇంటో ళ్ళు లంగా జాకెట్టిచ్చేరు ఇదుగిదే అరగదీ సరగదీసి సిరుగట్టిపోయింది ఈ ఏడాది కూడా యిస్తారేవో నని ఆసెట్టుకున్నాను మా యమ్మ పన్లోకే ఎళ్ళడం నేదు మా యప్పకి పెళ్ళి కుదిరిపోయింది మరి మాయమ్మసూస్తె యిలాగి

"ఓ లేటి సోది?" అని విసుక్కుంది లక్ష్మి

మాటాడకుండా మళ్ళీ పుస్తకంలో తలదూర్చింది మంగి కాని ఆ పుస్తకం నిండా ఎర్రెర్రటి పువ్వులూ నీలం నీలం పువ్వులూ తెల్లటి పట్టుకుచ్చులాంటి లంగా కనిపిస్తోంది దీక్షగా చూస్తున్నకొద్దీ ఖంగు ఖంగుమన్న అమ్మ దగ్గులోంచిపడే ఎర్రటి రక్తం బిళ్ళలూ నీలం



అభివ్యక్తం

నీలంగా మారిపోతున్న అమ్మ శరీరం అక్షరాలు కనిపించని తెల్లని కాగితాలు మాత్రమే మంగి కళ్ళముందు కదులుతున్నాయి

"ఒలినెగే. డ్రాయింగు మేస్టారొచ్చేరు అని మోచేత్తో పొడిచింది లక్ష్మి

ఆయనేదో వర్కు అప్పగించేరు

అంతే మధ్యాహ్నం రెండో పిరియడు వరకు చదవడానికి సమయమూ చిక్కలేదు. ఆలోచించ డానికి సందూ దొరకలేదు

మధ్యాహ్నం రెండో పిరియడు

భగ భగ ఎండ మండించేస్తోంది మొదటి బెంచీలో మొదటగా కూర్చున్న లావణ్యమీద కటికీ లోంచి సగం వరకే పడిన ఎండ పక్ష పాతం చూపిస్తూ వెలుతుర్ని పువ్వుల్లా ఆ పిల్ల మీద జల్లుతోంది రెండో బెంచీ చివరలో కూర్చున్న మంగిమీద మరిగించిన ఎండా, కరిగించిన వేడీ కలిపి జల్లులా కొట్టేస్తోంది

సోషలు మేస్టారు పాఠం మొదలెట్టబోతున్నారు

మాస్టారూ ప్రశ్నలడుగుతానన్నారూ గుర్తు చెయ్యమన్నారు కూడాను" అంది లావణ్య లేచి నిలబడి వినయంగా

"అవును కదూ వెరీ గుడ్ ఏదీ నువ్వే ముందు అప్పజెప్పు అంటూ లావణ్యకేసి తిరిగేరు

విజ్ఞానాన్ని నింపుకున్న పెద్ద పెద్ద కళ్ళు, కష్టాల ఎండ కన్నెరగని చిదిమితే పాలుగారే బుగ్గలూ, అప్పజెప్పే పెదాలు కదిపే తీరులో అమాయ కత్వమూ, బిగువుగా చేతులు కట్టుకోవడంలో వినయమూ

సోషలు మేస్టారు లావణ్యకేసి ఆప్యాయంగా చూస్తూ ఆసక్తిగా వింటున్నారు

సోషలు మేస్టారి కళ్ళ ముందు మొన్నటి డియ్యీవో విజిటు

మ్యున్సిపల్ టీచర్లకూ, రెసిడెన్షియల్ టీచర్లకూ నక్కకీ నాకలోకానికీ మధ్య వున్నంత తేడా వుందంటారు పదవ తరగతి పరీక్షల్లో వాళ్ళకొచ్చిన పర్సెంటేజిని గొప్పగా ఉటంకించేరు డియ్యీవో

ఎందుకుండదూ? మంచి మెరిటు వుంటేనే గాని సీటు దొరకదక్కడ మరి మ్యున్సిపల్ స్కూలో పుష్పక విమానం

తన క్లాసుకొచ్చి డియ్యీవో గారు

'ప్రస్తుతం సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎవరు? అని అడిగేరు తొమ్మిదో తరగతి సిలబసు లోనే లేదా విషయం అయితే జనరల్ నాలెడ్జి అంశంగా చెప్పొచ్చును కదా అని తన మీదనే విరుచుకుపడతారు

కాని జనాభా లెక్కలూ, పశువుల గణాంక సేకరణా, ట్రాపిక్ గణాంక సేకరణా, వెనుకబడినవారి గణాంక సేకరణా, ఇళ్ళ నెంబర్లు వెయ్యడం, రేషను కార్డుల తయారీ పంపిణీ, మ్యున్సిపల్ ఓటర్లకు ఫోటో ఐడెంటిటీ కార్డుల తయారీ . పంపిణీ, అన్ని రకాల ఎన్నికలూ వీటితో సంవత్సరంలో సగ భాగం పోతుంది పాఠాలు చెప్పడానికీ లేదు లోకజ్ఞానం బోధించడానికెక్కడ?

లావణ్య లేచి నిలబడింది

"శ్రీ ఆరెస్ పాథీక్ ' అంది స్పష్టంగా

సరి అయిన జవాబుకోసారి "గుడ్" అంటూను, చెప్పే తీరుకు మరోసారి "గుడ్ గుడ్" అంటూను మెచ్చుకున్నారా అమ్మాయిని

'అయినా మీలాంటి అనుభవజ్ఞుల క్లాసులో నేను ప్రశ్నలు వెయ్యడమేమిటి?" అంటూ ఓ ప్రశ్ననే పూలహారంగా మేస్టారి మెడలో వేసేరు డియ్యీవో గారు

అడిగిన ప్రశ్నకు జవాబిస్తే మేస్టారు పాఠాలు చెప్పినట్టు, రాకపోతే మేస్టారు కాళ్ళు చాపుకుని

సంక్రాంతి

మకర సంక్రమణమ్ము, మణుల వచ్చినది
మధుర సంక్రమణమ్ము, మణుల వచ్చినది
బంతియును చేమంతి వంతు పోయినవి
అందాల దీవులై అతిశయించినవి.
సింగార మొలికించె, ముంగిళ్ళ, గొబ్బి!
ఇంటింట సిరుల, తా, నెగబోసె యుబ్బి
గంగిరెద్దుల వాడు, గానమ్ము సలిపి
ప్రాత బట్టల తృప్తి పడి, పరవశించె!
కోడి కూయక ముందె, గొంతు సవరించి
హరిని కీర్తించి, దాసరి, మేలుకొలిపె,
గంటలు సవరించి, జంట జంగాలు, శం
కరు పాడి,దీవనల్ కురిపించినారు.
మకర సంక్రమణమ్ము, మణుల వచ్చినది
మధుర సంక్రమణమ్ము, మణుల వచ్చినది.

-పైడిపాటి సుబ్బరామశాస్త్రి

విధులను నిర్లక్ష్యం చేస్తున్నట్టు నవ్వుకున్నారు సోషలు మేస్టారు

లావణ్యకేసి మరోసారి ఆప్యాయంగా చూసేరు

అప్పజెప్పేసేను మాస్టారూ ' అంది

వరసగా ఆ బెంచీలో ని వాళ్ళంతా అయ్యేరు

రెండో బెంచి, గుండెల్లో రైళ్ళు పరిగెడుతున్నాయి మంగికి

'ఊ అప్పజెప్పు " కఠినంగా అన్నారు మేస్టారు

మంగి ముంగిలా నిలబడింది

ఏం వచ్చునా రాదా?

తల అడ్డంగా వూపింది.

అసలు నిన్నను చదవమన్నాను చదివేవా లేదా?

తల అడ్డంగా వూపింది

'తాటి పట్టలా తలూపడమే గాని చెప్పింది చదవాలన్న ఇంగితం లేదు ఏవీ ఎందుకు చదవలేదూ "

"మరండీ మా అమ్మకి బాగోలేదండి '

"అయితే నువ్వు దగ్గరుండి మందిచ్చేవా '

పిల్లలంతా కిసుక్కున నవ్వేరు మరింకేం మేస్టారు పులైపోయేరు

'మా యప్ప మాయమ్మ నాస్పట్లుకి తీసికెళ్ళిం దండి. ఇంటికాడెవళ్ళూ లేరనీ ."

దొంగోడు రాకుండా దుడ్డు కర్రతో కాపలా కాసేవా వంటా వార్పూ చేసేసేవా చదవమంటే చాలు కథలు చెప్పేస్తావు ఎంత బుద్ధి చెప్పినా వంట బట్టించుకోరు అంతెందుకు తొమ్మిదో క్లాసు కొచ్చేవు. మాట తీరే మార్చుకోవు సదవనేదండి అనడమే గాని చదవలేదండి అని చెప్పడాని క్కూడా



ఈ సంవత్సరం దీపావళి కథల పోటీలో ఎన్నికైన ఆరు కథలలో నూ అక్షర క్రమం ప్రకారం ముచ్చటగా మూడవ కథ అయినా నాకు నచ్చిన క్రమంలో మొదటి కథ 'కుండీలో పూల మొక్క'. కుండీలో పూల మొక్కని పరిమితి మించి ఎదగనీయడు యజమాని. అతడు ఆ మొక్క అందాలను ఆస్వాదిస్తాడే తప్ప, ఎదుగుదలను హర్షించలేడు. రాగిణి భర్త కూడా 'రాగిణి'ని కుండీలో పూల మొక్కగా మాత్రమే భావించి, సైన్సులో ఇంకా ఇంకా చదువుకుని ఏదెదో

దీపావళి కథలపై వ్యాస రచన పోటీలో మొదటి బహుమతి రు. 250/-లు పొందిన వ్యాసం

కొత్తని కోరే పాఠకులకు చక్కని విందు

సాధించాలనే ఆమె తపనను గుర్తించలేక పోయాడు. పద్మ వేసిన పెయింటింగు నిజంగా నూటికి నూరుపాళ్ళు 'రాగిణి' జీవిత దర్పణం. కొత్తని కోరే పాఠకులకు ఈ కథ ఒక చక్కని విందు.

ఇక రెండవ స్థానం 'క్షీరధార'ది."నీటిలో పడవ వుండొచ్చును. కాని పడవలో నీరుండరాదు. మనిషికి డబ్బుండొచ్చును. కాని డబ్బుకోసం మనిషుండ రాదు"- ఇదీ విలువ కట్టలేని సత్యం. ఒకప్పుడు తన క్షీర ధారతో పరాయి బిడ్డ ఆకలి తీర్చి, ప్రాణం నిలిపిన ఓ మాతృమూర్తి అనసూయ. అప్పు పేరుతో ఆమె కన్న బిడ్డను, మానవత్వం మరచి క్షీరధారకు దూరం చేయటం ఇష్టంలేక ఆవుని తీసుకోకుండానే ఆమె బాకీని చెల్లు వేసి తన కృతజ్ఞతను చాటుకున్నాడు నారాయణ. ఆద్యంతం ఆవు పాలంత తీయగానూ, గోమాతంత పవిత్రంగానూ, మాతృత్వమంత మహనీయంగానూ, కృతజ్ఞతంత కమ్మగానూ అనిపించింది ఈ కథ.

నాకు నచ్చిన మూడవ కథ 'ఆయమ్మ'. మంచి కథ సూటిగా మనసును తాకుతుంది. మనిషిలోని 'మనిషి'ని తట్టి లేపి అనుబంధాల విలువను అందంగా చెప్పగలుగుతుంది. రాజమ్మ కన్నబిడ్డలు లేకపోయినా 'రఘు' చేత అమ్మా అని పిలిపించుకుని, మాతృత్వం లోని మాధుర్యాన్ని తనివి తీరా జుర్రుకుంది. తన కోడలు 'సుజాత' లోకం చేత గొడ్రాలు అనిపించుకోకూడదనే దొడ్డ మనసుతో ఒక అనాధకు ఆమెని తల్లిని చేసి, ఆ బిడ్డకు తానే ఆయమ్మ అయిన రాజమ్మ నిజంగా ధన్యజీవి! 'నానమ్మ' కాలేకపోయిన రాజమ్మ 'ఆయమ్మ'గా పది కాలాలపాటు పాఠకుల తలంపులలో నిలిచి వుంటుందనటంలో సందేహం లేదు.

ఇక నాకు నచ్చిన నాల్గవ కథ 'మమతల శిఖరం'. కడుపున పుడితేనే బిడ్డలు లేకుంటే కారనుకోటం శుద్ధ అవివేకం. తాను కన్నబిడ్డ తనను కాదని వెళ్ళిపోయినా, తనను వృద్ధాప్యంలో కన్నవాడి కంటే మిన్నగా ఆదుకున్న వారాల అబ్బాయి'మౌళి' కథ చెప్పి ఓ సవతి తల్లి హృదయంలో మాతృత్వాన్ని మేల్కొల్పింది వర్ధనమ్మ. వర్ధనమ్మ ఏం చెప్పదలచుకుందో ముందుగానే తెలిసిపోతుంది ఈ కథలో. అయినా పట్టు సడలకుండా కథను కమ్మగా నడిపించి 'అమ్మా' అంటే ఏమిటో కళ్ళు చెమగిల్లేలా చెప్పగలిగారు రచయిత(త్రి).

ఇక అయిదవ కథ 'జాతస్య హి ధృవో మృత్యు...' చావు పుట్టుకలు రెండూ సహజమైనవే. కాని మనిషి చావంటే ఎందుకో విపరీతంగా భయపడతాడు. కాని ఎవరినైనా చావు భయం నుండి తప్పించటం కన్నా, బతుకు భయం నుండి తప్పించటం మిన్న! రాములి కొడుక్కి తన నెత్తురిచ్చి రాముల్ని బతుకు భయం నుంచి తప్పించి హాయిగా ఫీలయ్యాడు సాగరి భర్త. ఈ కథలో తాను చెప్పదలచినది సూటిగా చెప్పి, చావుబతుకుల మధ్య క్షణభంగురమై నిలిచే ఈ జీవితాన్ని తన కలంతో చక్కగా చిలకగలిగారు రచయిత.

ఇక చివరి కథ 'వీడ్కోలు'. 'మెత్తని వాళ్ళని చూస్తే మొత్త బుద్ధి' అన్న సామెత. మెత్తని మనసుగల ఓ మేస్టారు ఏ తప్పు చేసినా తన విద్యార్థులను దండించక, వారి అల్లరిని చివరి కంటా భరిస్తూ వారు తమ అల్లరిలో ఉపయోగించిన కాగితం రాకెట్, అట్టతేలు, తాడూ, బొంగరం, సిరా మరకల లాల్చీ వంటి వస్తువులను వారి తీపిగుర్తులుగా దాచుకోవటం ఈ కథలో వస్తువు. అయితే ఈ కథలో అంతగా సహజత్వం లేదు. కథ చివరంటా చదివాక విశ్వనాథం మేస్టారి పట్ల 'అయ్యో పాపం పిచ్చి పంతులు' అనే జాలి; ఆయన అసమర్థత పట్ల సానుభూతి తప్ప, రచయిత ఆశించిన ఉన్నత భావం మాత్రం కలగదు. అందుకే ఈ కథ ఈ దీపావళి ప్రమిదలలో చివరి ప్రమిదగా మాత్రమే భాసిస్తుంది!

- వక్కలంక రామారావు

ప్రయత్నించవేం..." అన్నారు మేస్టారు తీక్షణంగా.

"చదివేనండి... కావాలంటే లావణ్య నడగండి. క్లాసులో చదివేను... అని అంది మంగి నిజాయితీగా.

"ఏమ్మా లావణ్యా?" అనడిగేరు.

వినయంగా లేచి నిల్చుని, బుద్ధిగా చేతులు కట్టుకుని, ముద్దుగా అంది లావణ్య... "మరండి మాస్టారూ... చదివిందండీ... కాని మధ్యలో వాళ్ళమ్మ గురించీ, వేసుకున్న బట్టల గురించీ, కబుర్లు కూడా చెప్పుకున్నారండీ..."

"అంతే. కబుర్ల మీదున్న దృష్టి చదువు మీదుంటే ఎప్పుడో బాగుపడును..." అంటూ రెచ్చిపోతున్నారు సోషలు మేస్టారు.

అప్పుడొచ్చింది.

ఏవిటేవిటి... ఎవరెవరు...

అప్పు... సత్తెవప్పు...

ఎలాగెలాగొచ్చింది...

రొప్పుకుంటూ... రొజుకుంటూ...

ఎందుకెందుకు...

మంగిని తీసుకు వెళ్ళడానికి...

మేస్టారికోవని చెప్పింది...

"మేస్టారండీ... మంగి నొక సుట్టు పంపించండి..." అంటూ ఆయాసం తీర్చుకుంది. ఆ సేందట్లో మేస్టా రప్పుడే సత్తెవప్పు మీద ఎగిరిపోను.

"మా యమ్మ సచ్చిపోయిందండి..." అంది మళ్ళీ. అంతే. సత్తెవప్పకి మరి నోరూ రాలేదు. కడుపులోని శోకం ఆగనూ లేదు.

మేస్టారు గుండె చెరువై పోయింది. ఒళ్ళు నీరైపోయింది.

ఎంత తప్పు.. ఎంత పని... ఎంతెంత తిట్లు తిట్టేడు...

కసాయి కూడా బలిసిన పశువుల మీదనే కాని బక్క పశువుల మీద కత్తి ఎత్తడే...

అయ్యో... అయ్యయ్యో...

మంగికేసి ఆర్ద్రంగా చూసేరు.

"ఊ వెళ్ళు..." అన్నట్టు చూసేరు.

మంగి వెళ్ళింది. వెళ్తున్న మంగికేసి నీటి పొరలో నుండి చూసేరు మేస్టారు.

నల్లగా బక్కగా... చీకిరి జుత్తులో ... జిడ్డోడుతూ... జాకెట్టు మాసిపోయి... లంగా మాసికల్తో... తల్లి లేని నల్ల మేకపిల్లలా... అనాథగా... దారీ తెన్నూ కానరాక జాలిగా వెక్కిళ్ళు పెడుతూ...

మరి చూడలేక క్లాసులోకి చూపు మరల్చేడు మేస్టారు.

ఎదురుగా లావణ్య...

గొంతులో మేతను కుక్కుతుంటే తినలేక తింటూ చుట్టూ ఏం జరుగుతున్నా పట్టించుకోకుండా సగం మూసిన కళ్ళతో నిర్లిప్తంగా చూస్తూనే అందరినీ తన వైపు ఆకర్షించుకొనే పందెం పొట్టేలులా కన్పిస్తున్నదిప్పుడు లావణ్య. □